ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:13.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై దాడికి నిరసన తెలిపేందుకు బయల్దేరిన ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలను పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు.
2. బీఆర్ఎస్ నేతల అరెస్టును ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఖండించారు.
3. BRS నాయకులు తమ అంతర్గత వివాదాలతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.
4. భారీ వర్షాలు, వరదలకు తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని మానవీయ కోణంతో ఆడుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గ్రుహ నిర్బంధం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై దాడికి నిరసన తెలిపేందుకు బయల్దేరిన ఆ పార్టీ ప్రజా ప్రతినిధులను పోలీసులు ఈ ఉదయం రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ గ్రుహ నిర్బంధం చేస్తున్నారు. హైదరాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం క్రుష్ణారావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర నాయకులను పోలీసులు శాంతి భద్రతలు కాపాడేందుకు ముందస్తు చర్య గా గ్రుహ నిర్బంధం చేశారు. హరీశ్ రావు నివాసానికి వస్తున్న బీఆర్ఎస్ నేతలు సునీతా లక్ష్మారెడ్డి, మాలోత్ కవితను కూడా పోలీసులు అడ్డుకున్నారు. ఈ రోజు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వద్ద పార్టీ సమావేశం నిర్వహిస్తామంటూ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. బాచుపల్లిలోని శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగారు. పోలీసులు తమను అడ్డుకోవడం పై కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సాయంత్రం వరకు కౌశిక్ రెడ్డి హౌస్ అరెస్టు చేస్తున్నామని, నగరంలో 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. నిన్న రాత్రి జరిగిన తోపులాటలో హరీశ్ రావు భుజానికి గాయమవడం తో ఆయన ఈ ఉదయం వైద్య పరీక్షల కోసం

ఆసుపత్రికి వెళ్లేందుకు మాత్రమే హరీశ్ రావుకు పోలీసులకు అనుమతి ఇచ్చారు.

NE-KR

---------------------------------

**సబితా ఇంద్రారెడ్డి హౌస్ అరెస్ట్**

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీలోని తన నివాసంలో పోలీసులు  గృహనిర్బంధం చేశారు. ఛలో గాంధీ ఇల్లు పేరిట శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి హాజరకాకుండా ముందస్తుగా సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు.                    (పీటీసీ, రంగారెడ్డి జిల్లా)

------------------

**BRS -కేటీఆర్**

రాష్ట్ర వ్యాప్తంగా BRS నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ  గృహ నిర్బంధం చేశారని ఆరోపిస్తూ, ఈ చర్యను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఖండించారు. నిన్న అర్ధరాత్రి వరకు BRS నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఈ రోజు  రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రతిపక్షాలు సమావేశం కావడానికి కూడా అనుమతి లేదని అంటూ, ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలి, BRS నాయకులను అరెస్ట్ చేయడం అధికార పక్ష దిగజారుడు విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని KTR డిమాండ్ చేశారు. (MSL)

-------------------

**కాంగ్రెసు:**

BRS నాయకులు తమ అంతర్గత వివాదాలతో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. పార్టీ పార్లమెంటు సభ్యులు మల్లు రవి విలేకరులతో మాట్లాడుతూ, పోలీసులపైనే దాడి చేసి BRS నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, వారి చర్యలను ఖండించారు. కాంగ్రెస్, TDP శాసనసభ్యులను TRS పార్టీలో చేర్చుకొని గతంలో మంత్రి పదవులు ఇచ్చిన మాట గుర్తుచేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలనీ, ధర్నా చేయడానికి ధర్నా చౌక్ ఉందని చెబుతూ, ప్రజాస్వామ్యంలో దాడులకు పాల్పడటం

సరికాదన్నారు. BRS నాయకులు నిర్మాణాత్మకమైన ప్రతి పక్ష పాత్ర పోషించాలని సూచించారు. (MSL)

----------------------

**శాంతి భద్రతలు-పొన్నం ప్రభాకర్**

రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎవరు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.. హైదరాబాద్ లో తెలంగాణ , ఆంధ్ర అనే విభేదాలు సృష్టించవద్దని సూచించారు. హైదరాబాద్ పేరును దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. నేతల ఇళ్లపై దాడులు సరైనవి కావని, వాటిని తాను ఖండిస్తానన్నారు.

(పీటీసీ, హైదరాబాద్)

-------------------------

**సీఎం-డీజీపీ**

రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీ జితేందర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ జంట నగరాల్లోని మూడు కమిషనరేట్ల పరిధిలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండాలని పోలీస్ కమిషనర్లకు సూచించారు. శాంతి

భద్రతలకు విఘాతం కలిగించేలా  ప్రయత్నించే వారిపై చట్ట ప్రకారం  చర్యలు తీసుకోవాలని సూచించారు.  ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.                    (HYD-PTC)

--------------------

**పాడి కౌశిక్-రేగా కాంతారావు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన  దాడిని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఖండించారు. మొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఇంటిపైన దాడి చేయడం, ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకుల కారు పైన దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై చట్టప్రకారం చర్య తీసుకోలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం)

------------------------------

**Revised- వరద నష్టం:**

ఇటీవల భారీ వర్షాలు, వరదలకు పెద్ద ఎత్తున నష్టపోయిన తెలంగాణాను మానవీయ కోణంతో కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో కొద్ది సేపటి క్రితం కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి సమావేశం అయింది. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. అంతకు ముందు తనను కలసిన కేంద్ర బృందంతో రెవెన్యూ మంత్రి వరదల వల్ల జరిగిన తీవ్ర నష్టాలను వివరించారు. కేంద్ర బృందం రెండు రోజుల పాటు రాష్ట్రంలో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి భారీ వర్షాలు, వరదలు సంభవించిన నష్టాలను అంచనా వేసింది. ఈ బృందం తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనుండి. ----MSL

---------------------

**SC-KEJRIWAL**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ  నమోదు చేసిన అవినీతి కేసుకి సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి AAM ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రి వాల్ కు సుప్రీంకోర్టు ఈరోజు బెయిల్ మంజూరు చేసింది.  10 లక్షల రూపాయల పూచికత్తు పైన ముఖ్యమంత్రి కి బెయిల్ మంజూరు చేశారు. బెయిల్ కు షరతులు విధిస్తూ సుప్రీంకోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు ఈ కేసు గురించి బహిరంగంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మినహాయింపుల ఇస్తే  తప్ప విచారణ న్యాయస్థానంలో అన్ని విచారణలకు హాజరుకావాలని ఆదేశించింది.

**NSD**

-------------------------------

**ఏచూరి సంతాపం - ఆసిఫాబాద్**

సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరనిలోటని సీపీఎం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కుశాన రాజన్న, కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ అన్నారు. ఏచూరి మరణానికి సీపీఎం ఏరియా కమిటి సంతాపాన్ని ప్రకటిస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో, కాగజ్ నగర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

----------------------------

**ఆసిఫాబాద్- వైద్యులకు నియామక పత్రాలు అందజేత**

ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా ఒప్పంద పద్ధతిన ఐదుగురు మొబైల్ మెడికల్ యూనిట్ వైద్యులకు నియామక పత్రాలను ఆసిఫాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాంతో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

----------------------------------------

**మదర్ డెయిరీ ఎన్నికలు**

మదర్ డెయిరీ డెరెక్టర్ల ఎన్నికలు రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని ఎస్‌వీ కన్వెన్షన్‌లో ఈ రోజు జరిగాయి. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సమితి చైర్మన్లు ఈ ఎన్నికలో పాల్గొన్నారు. రేపు ఫలితాలు వెల్లడికానున్నాయి. అనంతరం నూతన పాలకవర్గం సమావేశమై డెయిరీ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. మదర్ డెయిరీలో 297 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా 15 మంది డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉండగా.. ఇప్పటికే 9 మంది ఎన్నికయ్యారు. మిగిలిన ఆరుగురి ఎన్నిక కోసం తాజాగా పోలింగ్ నిర్వహించారు.

(పీటీసీ, రంగారెడ్డి జిల్లా)

--------------------

**నల్లగొండ-క్రీడలు**

ఖేలో ఇండియా ఆధ్వర్యంలో జరిగే జాతీయ తైక్వాండో పోటీలకు నల్లగొండ జిల్లాకు చెందిన జి.అక్షయ, జె. రేష్మ, వి. శ్రేష్టచంద్ర ఎంపికయ్యారని తైక్వాండో సంఘం జిల్లా

కార్యదర్శి ఎం.డి. యూనుస్ కమాల్ తెలిపారు. తమిళనాడులోని దుండిగల్ లో జరుగుతున్న ఈ పోటీల్లో సత్తా చాటిన వారిని అంతర్జాతీయ పోటీలకు ఎంపిక చేస్తారని చెప్పారు.

(పిటిసి, నల్లగొండ జిల్లా)

---------------------------------

**నల్లగొండ-స్కాలర్ షిప్**

జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష 2024-25 కొరకు ఆన్ లైన్ దరఖాస్తు గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు నల్లగొండ జిల్లా విద్యాశాఖాధి కారి బి. భిక్షపతి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

(పీటీసి, నల్లగొండ)

----------------------

**సిరిసిల్ల-ఎనీమియా పరీక్షలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎనీమియా నిర్ధారణ పరీక్షలను ఈనెల రేపటి నుంచి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో

నిర్వహించనున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తెలిపారు. గర్భిణీలు, బాలింతలతో పాటు ఆరేళ్ల లోపు చిన్నారులు, 10 నుంచి 19 సంవత్సరాల లోపు బాలికలకు ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. జిల్లాలో 54 వేల 276 మందికి పరీక్షలు చేయను న్నట్లు తెలిపారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల)

-------------------------

**భద్రాచలం**

భారీ వర్షాలు, వరదల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోలుకుంటోంది. వర్షాలు తగ్గడంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం 40 అడుగుల వద్ద గోదావరి ప్రవహిస్తుండగా.. సుమారు 8 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం)

-----------------------

**కాటమయ్య కిట్స్-సంగారెడ్డి**

కాటమయ్య రక్షణ కిట్లతో గీత కార్మికులు ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ అన్నారు. 41 మంది గీత

కార్మికులకు సుల్తాన్పూర్ సమీపంలో కొర్పోల్ రోడ్డులో కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని ఎక్సైజ్ శాఖ,బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు.

(పీటీసీ, సంగారెడ్డి)

-----------------------------

**వరద-సీఎం రిలీఫ్**

వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి AMR ఇండియా లిమిటెడ్ కంపెనీ కోటి రూపాయలను విరాళంగా అందించింది. కంపెనీ ఎండీ మహేశ్‌కుమార్ ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలోని ఆయన నివాసంలో కలిసి చెక్ అందజేశారు. (డెస్క్)

-------------------------------

**భద్రాచలం-ఆందోళన**

ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్య చేయాలని చూసిన నిందితుడికి ఉరి శిక్ష విధించాలంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఈ రోజు ఆందోళన చేపట్టారు. ఆదివాసి బిడ్డలపై జరుగుతున్న ఆకృత్యాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అడ్డుకట్ట వేయాలని ఆదివాసీ నాయకులు కోరారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం)